
సూర్య www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragnamagazine@gmail.com
బుధవారం 7 మే 2025 పేజీలు 8


కష్టాల్లో..గురువు

## DSC/ TET SPECIAL


జాగ్రఫీ




తెలుగు


ఎకానమి


ఉద్యోగ సమాచారం


బయాలజి



కరెంట్ అఫైర్స్




GENERAL ENGLISH

ప్రజ్ఞ సంచిక కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

పాలిటి

REASONING

# కష్టాల్లో, కన్నీళ్ళల్లో కొట్టుకుపోతున్న 'గురువు'




ఓం సహనావవతు
సహనౌ భునక్తు
సహవీర్యం కరవావహై
తేజస్వినావధీతమస్తు
మావిద్విషావహై
ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః

**మన దేశంలో ఒకప్పుడు పాఠశాలల్లో గురుశిష్యుల మధ్య మార్మోగిన శాంతి మంత్రమిది. దీనికి అర్థం ఏమిటంటే.... ఆ భగవంతుడు ఇద్దరినీ రక్షించుగాక, వృద్ధి చేయుగాక, అధ్యయనానికి అవసరమయిన శక్తిని ఇవ్వుగాక, వెలుగుని ఇవ్వుగాక మరియు మా ఇద్దరి మధ్యన విద్వేషాలు, విభేదాలు తలెత్తకుండా ఉండుగాక". ఎంత గొప్ప ఉపనిషత్తు మంత్రమిది. మరికొంత వివరంగా.. మా ఇద్దరం (గురుశిష్యులు) కేవలం బాగుండాలనే కాదు, వృద్ధి చెందాలి. ఎందుకంటే ఎదురుగా ఉన్న పని అంత తేలికయినది కాదు. కనుక దానిని సాధించే శక్తి మాకివ్వాలంటూ తద్వారా మా ఇద్దరి జీవితాలలో వెలుగు ఇవ్వాలి. గురుశిష్యుల అంతరాంత రాలలో జీర్ణమయిపోయిన భారతీయ శ్లోకం ఇది.**

**బలహీనమయి పోతున్న బంధం ....**

నేడు గురుశిష్యుల మధ్య బంధం బలహీనమయి పోయింది. గురువు గౌరవాన్ని ఇష్టారాజ్యంగా ప్రశ్నించే విద్యార్థుల, తల్లిదండ్రుల వల్ల గురువు పరిస్థితి కష్టాల్లో పడిందు. మొన్నటికి మొన్న విద్యార్థులు తమ మాట విన దం లేదని, ఏకంగా ఉపాధ్యాయుల్లో ఒకరు పిల్లల ముందు గుంజిళ్ళు తీసారు. నిన్న ఒక ఉపాధ్యాయుడు పిల్లల అల్లరి భరించలేక వారి తల్లిదండ్రులకు ఉత్తరం రాసారు. ఏమిటి? ఈ విధి రాత? సంవత్సరం క్రితం అనుకుంటా.. చిత్తూరు జిల్లాలో అనుకుంటా.. ఉపాధ్యా యుడు పాఠం చెబుతుంటే పక్కరూంలో పిల్లలు అల్లరి చేస్తున్నారు అని వెళ్ళి వారించబోగా వారించబోయిన ఉపాధ్యాయుడే మృత్యువాత పడటాన్ని మనందరం గమ నించాలి. ఇదంతా పక్కన పెడితే రీసెంట్‌గా ఉత్తరాంధ్ర లో ఒక ఇంజనీరింగ్ కాలేజీలో సెల్‌ఫోన్ విషయమయి టీచర్‌ని విద్యార్థి చెప్పుతో కొట్టిన ఘోరంవిన్నాం.. చూసాం.

**మనం ఎక్కడనుండి ఎక్కడికి పోతున్నాం...**

నిజానికి మనం ఎక్కడనుండి ఎక్కడికి పోతున్నామో అర్థం కావటం లేదు. విద్యార్థులకు మొదటి పాఠశాల ఇల్లు. తల్లిదండ్రులు ఇళ్ళల్లో తమ పిల్లల పట్ల చూపి స్తున్న అతిప్రేమ లేదా గారాబం లేదా అతికోపం యొక్క రిఫ్లెక్ట్ డైరెక్టుగా విద్యాలయాల్లోని తరగతి గదులపై పడు తోంది. నేడు పరిస్థితి ఎలా ఉందంటే గురువు విద్యార్థిని గట్టిగా ఒక మాట అనడానికి లేదు. అల్లరి చేస్తుంటే భయపెట్టడానికి ఒక చిన్న దెబ్బ కొట్టడానికి లేదు. వెంటనే మీడియా మరియు అధికారులు దిగిపోయి ఉపాధ్యాయుడిని జనాల ముందు నిలబెట్టేస్తున్నారు. కానీ మా జమానాలో దజన్ల కొద్దీ బెత్తాలు వీపులపై విరిగేవి. మా గురువు గారయితే ఈతబెత్తాలు నాతోనే కోయించి తెచ్చి ఇచ్చిన నన్నే కొట్టేవారు. వారి దయ వల్లనే నేను కొద్దో గొప్పో ఇంగ్లీష్ నేర్చుకోగలిగాను. రేపు చెప్పకపోతే కొడతారన్న భయంతో పాఠం ఎక్కేసేది. మొన్నామధ్య అనుకుంటాను.. తమిళనాడులో గొప్పగొప్ప ఉద్యోగాల్లో ఉన్నవారు గెట్ టు గెదర్ పెట్టుకొని తమ పూర్వాశ్రపు గురువుకి బెత్తం ఇచ్చి తలో చేయి చాపి కొట్టించుకున్నారు. ఈ వీడియో వైరల్ అయింది. టీచర్ కొడుతుంటే ఇంకా నాలుగేయండి మాస్టారూ అని ఒకప్పటి విద్యార్థుల తల్లిదండ్రులు అనేవారు. ఇప్పు డైనా, ఎప్పుడైనా విద్యార్థులను కొట్టాలని కాదు. భయపెట్టాలి. కొందరంటారు భయపడితే పిల్లలు భయ

చూసేవాళ్ళం. భావనాఋషి అని పదో తరగతిలో ఇంగ్లీష్ కమ్ మాథ్స్ చెప్పే మాస్టారు ఉండే వారు. తేడా వస్తే గట్టిగా కొట్టేవారు. వీపు విమానం మోత మోగి పైన వెళ్తున్న విమానం వరకు ఆ సౌండ్ వినబడేది. తన్నులు తినే వాళ్ళం కానీ ఆయనంటే ఇంత కూడా కోపం ఉండేది కాదు. కొట్టారు అని ఇంట్లో కూడా చెప్పేవాళ్ళం కాదు. ఒకవేళ చెప్పినా నువ్వే ఏదో కోతిపని చేసి ఉంటావు అందుకే కొట్టి ఉంటారు అని తల్లిదండ్రులే అనేవారు.

**విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి....**

రోజులు మారాయి.. కాదు కాదు.. మనుషులు

**ఎంతో పవిత్రమైన గురుశిష్యుల మధ్య బంధం నేడు బలహీనమయి పోయింది. గురువు గౌరవాన్ని ఇష్టారాజ్యంగా ప్రశ్నించే విద్యార్థుల, తల్లిదండ్రుల వల్ల గురువు పరిస్థితి కష్టాల్లో పడిందు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల చూపిస్తున్న అతిప్రేమ లేదా గారాబం వల్ల నేడు పరిస్థితి ఎలా ఉందంటే గురువు విద్యార్థులను గట్టిగా ఒక మాట అనడానికి లేదు. విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు , మారుతున్న సమాజ దృక్పథం ఫలితంగా ఇటు విద్యార్థులు, అటు ప్రభుత్వాలు గురువులకు చుక్కలు చూపించేస్తున్నాయి.**



భ్రాంతులకి గురవుతారు, ప్రేమ చూపాలి అని. కానీ ఆ ప్రేమే అతిగారాబంగా మారి చదువు రాని పరిస్థితి నేడు నెలకొని ఉంది.

అశోకుడని గొప్పరాజు. అంతకుముందు మానవతా వాది. తానన్నాడు... **"గురువులను గౌరవించాలి లేకపోతే సమాజంలో శాంతి లోపిస్తుంది".** తాను జారీ చేసిన 14 శిలాశాసనాల్లో ఎక్కువగా ఇదేవిషయం చెప్పాడు. యానాదిశెట్టిగారు, శాస్త్రిగారు, వెంకాయమ్మ గారు, సత్యన్నారాయణగారు, భాస్కరాచారి, విష్ణుమూర్తి గారు.. వీరందరూ ఎవరనుకున్నారు..? ఏడవ తరగతిలో నాకు విద్య మరియు బుద్ధులు నేర్పిన గురుదేవుళ్ళు. వీరిలో ఎవరు ఎదురైనా సైకిల్ దిగి నిల బడేవాళ్ళం. వాళ్ళు ఏదయినా పని చెపితే ప్రాణం పెట్టి చేసేవాళ్ళం. గురువుగారు ఎప్పుడు పని చెపుతారా? అని ఎదురు

మారారు. విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి. గురువులను టార్చర్ పెట్టే పరి స్థితులొచ్చేశాయి. ఇటు విద్యార్థులు, అటు ప్రభుత్వాలు గురువులకు చుక్కలు చూపించేస్తున్నాయి. కరోనా పుణ్యంతో తెలియని మాయా టెక్నాలజీ వచ్చి పడింది. గూగుల్ షీట్లు నింపడం, నింపినవే నింపడం, ఇచ్చిన సమాచారమే పదిసార్లు ఇస్తుండటం వల్ల పాఠం చెప్పే నిడివి, నాణ్యత (క్వాలిటీ) దెబ్బ తింటున్నాయి. దీనికి తోడు విద్యాలయానికి వెళ్ళినట్లు నిజనిరూపణ చేసుకోవటానికి సత్యహరిశ్చంద్రుని మించిన పరీక్షలున్నాయి. వానిలో ఒకటి బయోమెట్రిక్, రెండు మాన్యువల్ హాజరు పట్టీలో సంతకం, మూడు ఫేషియల్ రికగ్నిషన్, నాలుగు విద్యార్థుల ఫేసుల రికగ్నిషన్. దీనివల్ల సమయం కోల్పోవటం, మరియు ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌కి గురువులు లోనుకావడం జరుగుతున్నది.

**మారుతున్న సమాజ దృక్పథం...**

దీనికి తోడు ప్రభుత్వాలు సమాజాన్ని టీచర్లకు వ్యతిరేకంగా ఎగదోస్తున్నాయి. లక్షల జీతాలు అంటూ బహిరంగంగానే ఊదరగొడుతున్నారు. నెలకి 2500 రూపాయల జీతంతో సర్వీసులో చేరి 35 ఏళ్ళ పైబడి సర్వీసు చేస్తే కాని లక్షరూపాయల వేతనం రాదు. తన జీవితం మొత్తం కరిగిపోయింది. దీనికితోడు తీసుకునే వేతనంలో ఓ రెండు నుంచి మూడు నెలల జీతం ఇన్‌కం టాక్సు కట్టాలి. అంతేగాక మళ్ళీ బయట కొనే వస్తువులపై జీఎస్టీ చెల్లించాలి. అంటే రెండు సార్లు పన్నులు కట్టాలి. ఒక ముఖ్యమంత్రి అంటారు.. రాష్ట్రబడ్జెట్‌లో సగం టీచర్ల జీతాలకే సరి పోతున్నది, మళ్ళీ తనే అంటారు. టీచర్లకున్నన్ని సెల వులు మరి ఏ ఉద్యోగులకి లేవు". దీనిని నిశితంగా పరిశీలిస్తున్న సమాజానికి ఎలాంటి సంకేతాలు వెళతాయి? జనాభా లెక్కల నుండి కుల గణన వరకు, ఎలక్షన్ డ్యూటీల నుండి ఎన్యుమరేటర్ల వరకు గ్రౌండ్ లెవల్‌లో పనిచేసి ఆ ప్రభుత్వానికి సమాచారం ఇవ్వవలసింది ఈ ఉపాధ్యాయులే కదా! గెలిచే వరకు ఉద్యోగులకి ఇవ్వాల్సినవి ఇస్తామని చెప్పడం, గెలిచిన తరువాత ఇవ్వాల్సినవి ఇవ్వకపోగా లెక్కలు తగ్గించి చూపడం, అవసరానికి ఇవ్వకపోవడం. ప్రభుత్వాలు ఒకటి గమనించాలి- ఉపాధ్యాయులకి నిలువు జీతం తప్ప మరే ఆదాయ వనరుండదు. ఏదో తల్లిదండ్రుల నుండి వచ్చిన ఆస్తిపాస్తుల్లో లేదా వీరు తినో తినకో సంపాదించుకున్న చిన్నపాటి ఆస్తో తప్ప అప్పనా లుండవు. కనుక ఒకపక్క ప్రభుత్వాలు మరోపక్క విద్యార్థుల మధ్య గురువుల కష్టాల కన్నీళ్ళ సముద్రంలో కొట్టుకుపోతున్నారు.

**గురువులు సెన్సిటివ్ గా ఉంటారు....**

గురువుస్థానం చాలా సెన్సిటివ్. గురువులు కూడా సెన్సిటివ్ గానే ఉంటారు. రేపు చెప్పవలసిన పాఠానికి అనువైన వాతావరణాన్ని మానసికంగా ఈ రోజే ఏర్పరచుకుంటారు. ఇంటిలో నుండి మొదలయిన అనువైన వాతావరణం విద్యాలయం వరకు కొనసాగాలి. టీచర్ అంటే టీచింగ్ చేసేవారే కానీ నిరంతరం గూగుల్‌షీట్లు నింపేవారు కాదు. ఎలాంటి డిస్ట్రబెన్స్ లేకుండా ఒక గంట పాఠం చెబితే వచ్చే ఆనందం ముందు కోట్లు ఇచ్చినా దిగదుడుపే. పాఠం చెప్పి బయటికి వచ్చి **చేతికయిన చాక్‌పీస్‌ని కదుక్కుంటుంటే నాకిలా అనిపిస్తుంది... 'సమాజమనే శరీరానికి శోకిన పుండుకి ఆపరేషన్ చేసి వచ్చి చేతులు కదుక్కుంటున్న దాక్టర్లే ఉపాధ్యాయులు** అనిపిస్తుంది.


**ఏ.ఐ.తో వస్తున్న మార్పులు...**

ఏ.ఐ. వచ్చిన తరువాత గురువుల స్థానం మరింత ప్రశ్నార్థకమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వాలు ఏ.ఐ. విషయమై ఇంటర్న్‌షిప్‌ల విషయమయి కోట్లకు కోట్లు రూపాయలు పెట్టి ఎం.ఓ.యు.లు కుదుర్చు కుంటున్నాయి. నూతన విద్యాహక్కు చట్టం వచ్చిన తదు పరి కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టులని, ఇంటర్న్‌షిప్‌లని, లాంగ్‌టర్మ్, షార్ట్‌టర్మ్ అని కోర్సులు తెస్తూ కనీసంలో కనీసం సమ్మర్ వెకేషన్స్ కూడా లేకుండా చేస్తున్నాయి. మారుతున్న కాలానాకనుగుణంగా విద్యార్థులు, ఉపాధ్యా యులు మారవలసిందే. ఐతే ఇంటర్న్‌షిప్‌లు సమ్మర్ వెకేషన్‌లోనే ఉంటాయి. సమ్మర్‌లో కూడా వారిని మానిటరింగ్ చేయాలి. ప్రతి ఒక్క విద్యార్థిపై శ్రద్ధ చూపాలి. టీచర్ వృత్తి అన్ని వృత్తుల లాంటిది కాదు, విద్యార్థులకి మానసిక వికాసం కలిగించే ఉపాధ్యాయులకి మానసిక వికాసం లేకుండా పోతుంది. ఉపాధ్యాయుడు యంత్రంలా పనిచేయవలసిన పరిస్థితి. తనకీ ఒక ఫ్యామిలీ ఉంది, వాళ్ళకీ సమయం కేటాయించాలి లేకపోతే ఉపాధ్యాయుడే ప్రమాదంలో పడతాడు అన్న ఆలోచన ప్రభుత్వానికి ఉండటం లేదు.

అయినా, నలుగురు టీచర్లు కలిసిన చోట 'నా విద్యార్థి కలెక్టర్ అయ్యారు, నా విద్యార్థి డాక్టర్ అయ్యారు, నా విద్యార్థి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయ్యారు, నా విద్యార్థి గొప్ప పరిశ్రమకి ఓనర్ అయ్యారు.. నా విద్యార్థి సి.ఎం. అయ్యారు, నా విద్యార్థి విద్యాశాఖ మంత్రి అయ్యారు... అని గర్వంగా చెప్పుకుంటూ బ్రతికే భోళాశంకరులు ఉపాధ్యాయులు.



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238



# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

## పేదరికం - ప్రాక్టీస్ బిట్స్

**1. గ్రామీణాభివృద్ధికి సంబంధించి క్రింది వానిలో సరైనది గుర్తించుము.**

ఎ. చిన్న రైతుల అభివృద్ధి సంస్థ (యస్ఎఫ్‌డిఎ) 1969లో స్థాపించబడినది.

బి. ఉపాంత రైతులు మరియు వ్యవసాయ కార్మికుల అభివృద్ధి సంస్థ (ఎమ్ఎఫ్ఎఎల్‌డిఎ) 1968లో స్థాపించబడినది.

1. ఎ మాత్రమే సరైనది
2. 'బి' మాత్రమే సరైనది
3. ఎ,బి రెండూ
4. ఏవీ కావు.

జవాబు : 4

**2. ఎడారి అభివృద్ధి పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించబడినది?**

ఎ. 1977-78　బి. 1980-81
సి. 1972-73　డి. 2001-02

జవాబు : ఎ

**3. దుర్భిక్ష పీడిత ప్రాంతాల (కరువు పీడిత) కార్యక్రమం ఎపుడు ప్రారంభించబడినది?**

ఎ. 1973-74　బి. 1983-84
సి. 1993-94　డి. 2001-02

జవాబు : ఎ

**4. ఇటీవల ఏ రోజును 'ఎడారీకరణ మరియు కరువును' ఎదుర్కొనటానికి ప్రపంచ దినోత్సవాన్ని జరుపుకున్నారు?**

ఎ. మార్చి 17　బి. జూన్ 17
సి. సెప్టెంబరు 17　డి. జులై 28

జవాబు : బి

**5. కరువు పీడిత ప్రాంతాల కార్యక్రమానికి సంబంధించి సరైన అంశాన్ని గుర్తించుము.**

ఎ. పంటలు మరియు పశువుల ఉత్పత్తి, భూమి, నీరు మరియు మానవ వనరుల ఉత్పాదకతపై కరువు యొక్క ప్రతికూల ప్రభావాన్ని తగ్గించడం.

బి. మెరుగైన పంట నిర్వహణ, సాంకేతికతల ద్వారా వ్యవసాయ యోగ్యమైన భూములను సమర్థవంతముగా ఉపయోగించడంపై దృష్టి సారించడం.

సి. భారతదేశంలో క్షీణించిన భూ విస్తీర్ణం 105 మిలియన్ హెక్టార్లు అనగా దేశ విస్తీర్ణంలో దాదాపు 32%గా ఉంది.

డి. కరువు పీడిత ప్రాంతాల ప్రజలకు ఉపాధి మరియు ఉత్పాదక ఆస్తులసృష్టి కోసం 4వ ప్రణాళికలో ఈ పథకం ప్రారంభమైనది.

ఇ. పైవన్నీ సరైనవే.

జవాబు : ఇ

**6. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఎవరి పుట్టిన రోజున ప్రారంభించబడినది?**

ఎ. సర్దార్ పటేల్　బి. మహాత్మాగాంధీ
సి. సుభాష్ చంద్రబోస్　డి. నెహ్రూ

జవాబు : బి

**7. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు సంబంధించి సరైన అంశాన్ని గుర్తించుము.**

ఎ. ఈ పథకం 2005 ఆగష్టు 23న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో రూపొందించబడినది.

బి. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యంలేని కార్మికులకు సంవత్సరానికి 100 రోజుల వేతన ఉపాధికి హామీ ఇస్తుంది.

సి. 2006, ఫిబ్రవరి 2న ఈ పథకం ఎ.పి.లోని అనంతపురంలో ప్రారంభమైనది.

డి. ఈ పథకం ప్రారంభంలో అత్యంత పేదరికంలో ఉన్న 200 జిల్లాలను కవర్ చేయగా క్రమంగా దేశవ్యాప్తంగా 626 జిల్లాలకు విస్తరించబడింది.

1. ఎ,బి,సి,డి సరైనవి
2. సి,డి మాత్రమే
3. ఎ,సి,డి మాత్రమే
4. సి మాత్రమే

జవాబు : 1

**8. ఉపాధి హామీ పథకంను మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు?**

ఎ. ఉత్తరప్రదేశ్　బి. హర్యానా
సి. మహారాష్ట్ర　డి. అరుణాచల్‌ప్రదేశ్

జవాబు : సి



**9. 2015 సంవత్సరంలో యువతకు నైపుణ్య శిక్షణను అందించడానికి ఏ పథకాన్ని ప్రారంభించారు?**

ఎ. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం
బి. స్కిల్ డెవలప్‌మెంట్ యోజన
సి. దీన దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన
డి. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన

జవాబు : డి

**10. దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ప్రధానంగా ఏ వ్యక్తుల సమూహాన్ని లక్ష్యంగా చేసుకుంది?**

ఎ. గ్రామీణయువత　బి. పట్టణ యువత
సి. మహిళా పారిశ్రామికవేత్తలు
డి. సీనియర్ సిటిజన్ల పెన్షన్‌కు సంబంధించినది.

జవాబు : ఎ

**11. అసంఘటిత రంగంలో యువతకు ఉపాధిని కల్పించడానికి ప్రారంభించిన పథకం ఏమిటి?**

ఎ. ప్రధానమంత్రి ఆవాస్ యోజన
బి. స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్
సి. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్
డి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం

జవాబు : సి

**12. స్టార్టప్ ఇండియా చొరవ యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం**

ఎ. స్టార్టప్‌లకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించడం
బి. ఉపాధి కల్పనను సులభతరం చేయడం
సి. విద్య యొక్క నాణ్యతను పెంపొందించడం
డి. గ్రామీణ యువతలో నైపుణ్యాలను పెంచడం

జవాబు : ఎ



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



### మా ఊరు - మా చెరువు

**1. పిచోలా సరస్సును నిర్మించినది**

1. బంజారాలు మహారాజా ఉదయ్‌సింగ్
2. బంజారాలు, మహారాజా రంజిత్ సింగ్
3. పటేలియాలు, మహారాజా రంజిత్ సింగ్
4. పటేలియాలు, మహారాజా ఉదయ్‌సింగ్

**2. ఉదయసముద్రం అని ఏ చెరువును పిలుస్తారు?**

1. రామప్ప చెరువు　2. పానగల్లు చెరువు
3. ఉదయ్‌పూర్ చెరువు　4. హుస్సేన్ సాగర్

**3. క్రింది వానిలో సరియైన అంశాలను గుర్తించండి?**

ఎ. ఉదయపూర్ నగరాన్ని సరస్సుల నగరం అంటారు.
బి. ఉదయ్‌పూర్ రాజభవనాలన్నీ సరస్సుల ఒడ్డున నిర్మించారు.
సి. ఉదయ్‌పూర్‌లో ప్రముఖ సరస్సు 'పిచోలా'
డి. ఉదయ్‌పూర్ సరస్సు రాజస్థాన్‌లో ఉన్నది.

1. ఎ మరియు బి　2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి　4. ఎ,బి,సి మరియు డి

**4. హుస్సేన్‌సాగర్ పై ట్యాంక్‌బండ్ నిర్మించిన సంవత్సరం?**

1. 1936　2. 1948　3. 1946　4. 1943

**5. రాష్ట్రవ్యాప్తంగా ఎండిపోయిన చెరువుల పూడిక తీసి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నం ఏ పేరుతో చేస్తున్నది?**

1. మిషన్ కాకతీయ　2. మిషన్ భగీరథ
3. మిషన్ హరిత　4. మిషన్ ఇంద్రధనుస్సు

**6. హుస్సేన్ సాగర్ గురించి సరైన అంశాలను గుర్తించండి?**

ఎ. దీనిని 1562లో హజ్రత్ హుస్సేన్ షావలి నిర్మించాడు.
బి. దీనినే ట్యాంక్ బండ్ అంటారు.
సి. ఈ చెరువు గుర్రపు డెక్కల ఆకుతో నిండిపోయింది.
డి. హైదరాబాదు, సికిందరాబాదు నగరాలను కలుపుతూ ఉన్న దాని కట్టను 1946లో పెద్ద రోడ్డుగా మార్చారు.

1. ఎ మరియు బి　2. బి మరియు సి
3. ఎ,బి మరియు ఎ　4. ఎ,బి,సి మరియు డి

**7. పిచోలా సరస్సు ఈ నగరంలో ముఖ్యమైన సరస్సు**

1. జోద్‌పూర్　2. ఉదయ్‌పూర్
3. జైపూర్　4. భరత్‌పూర్

**8. క్రింది వాటిని జతపరుచుము**

1. రామప్ప చెరువు　ఎ. గండిపేట చెరువు
2. పానగల్లు చెరువు　బి. ట్యాంక్ బండ్
3. హుస్సేన్ సాగర్　సి. ఉదయ సముద్రం
4. ఉస్మాన్ సాగర్　డి. మానవ నిర్మితమైనది.

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-సి,2-డి,3-ఎ,4-బి
3. 1-డి,2-సి,3-బి,4-ఎ
4. 1-బి,2-డి,3-సి,4-ఎ

**9. క్రింది వానిలో సరికాని అంశాన్ని గుర్తించండి.**

1. పానగల్లు చెరువు నల్గొండ జిల్లాలో ఉంది.
2. ఉస్మాన్ సాగర్ మూసీనది ఉపనదిపైన ఉన్నది.
3. రామప్ప చెరువు 13వ శతాబ్దంలో నిర్మించారు.
4. హుస్సేన్ సాగర్‌నే గండిపేట చెరువు అని అంటారు.

**10. కాకతకీయులు, నిజాం రాజులు ఎలాంటి చెరువులు నిర్మించారు?**

1. గొలుసుకట్టు చెరువులు
2. ఆయువుకట్టు చెరువులు
3. తూముకట్టు చెరువులు　4. మత్తడి చెరువులు

**11. చెక్ డ్యామ్‌లు**

1. వాటర్ షెడ్ పథకంలో భాగం కాదు
2. భూగర్భజలం పెంచుట కొరకు ఉద్దేశించబడినవి.
3. భారీ నీటి పారుదలకు ఉద్దేశించబడినవి
4. బహుళార్థ సాధక పథకాలు

**12. తెలంగాణ అంతటా గొలుసుకట్టు చెరువులు నిర్మించిన వారు ఎవరు?**

1. రెడ్డిరాజు　2. వెలమ రాజులు
3. నిజాం రాజులు　4. చాళుక్యులు

**13. రామప్ప చెరువు గురించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.**

1. రామప్ప చెరువు జయశంకర్ జిల్లాలో కలదు.
2. రామప్ప చెరువు విస్తీర్ణం 24 చ.కి.మీ.
3. రామప్ప చెరువు మానవ నిర్మిత చెరువు
4. రామప్ప చెరువును 12వ శతాబ్దంలో నిర్మించారు.

**14. హుస్సేన్ సాగర్‌ను కుతుబ్‌షాహి పాలకులు ఏ సంవత్సరంలో నిర్మించారు?**

1. 1560　2. 1561
3. 1562　4. 1572

**15. పానగల్లు చెరువు గురించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.**


1. పానగల్లు చెరువు నల్గొండ జిల్లాలో కలదు.
2. పానగల్లు చెరువు మరొక పేరు ఉదయ నక్షత్రం
3. పానగల్లు చెరువును నిర్మించిన వారు కాకతీయ ప్రతాపరుద్రుడు
4. పానగల్లు చెరువుకు సమీపంలో ఛాయ సోమేశ్వరాలయం కలదు.

**జవాబులు :**
1)1, 2)2, 3)4, 4)3, 5)1, 6)4, 7)2, 8)3, 9)4, 10)1, 11)2, 12)3, 13)4, 14)3, 15)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ

# GENERAL ENGLISH for All Competitive Exams




# Articles

ARTICLES PRACTICE BITS

**1. His father is ------------professor.**
Choose the appropriate answer.
a)an university b)a university
c) the university d) university

**2. The worker , though old, is still ----------------Member.**
a) a union b) an union
c) the union d) union

**3. During their visit to India , the family saw-----------------**
Identify the appropriate option to complete the sentence.
a) a Taj Majal
b) an Taj Majal c) the Taj Majal
d)Taj Majal

**4. Arvind owned Jewellery shop in the city**
Identify the correct option.
a) a largest b) an largest
c) the largest d) largest

**5. Who is --------standing at the gate?**
Choose the correct option to complete the sentence.
a)a person b) an person
c) the person d) person

**6. Mount Everest is the highest peak in -----------------**
Choose the correct option to complete the following sentence.
a) the Himalayas b) a Himalayas
c) an Himalayas d) Himalayas

**7. The Government is planning to dig a tunnel through ------------**
Choose the correct option to complete the sentence.
a) an Aravalis b) a Aravalis
c) the Aravalis d) Aravalis

**8. He is ---------------student .**
Choose the correct option to complete the sentence.
a) the American b) an American
c) a American d) American

**9. This is ----------------that I wanted.**
Choose the correct option to complete the sentence.
a) a same pen b) the same pen
c) an same pen d) same pen

**10. It is ----------------book.**
Choose the meaning of the expression " like a fish out of water"
a)a unique b) an unique
c) the unique d) unique

**11. Choose the correct statement regarding the definite article 'the'**
a) "The ' is used before a singular noun that indicates somebody 's profession
b) "The'is used to introduce nouns for the first time
c) " The' is used to refer to specific nouns already known to the listener
d) " The ' is not used before nouns.

**12. One of the following is not an instance where articles are typically omitted. Identify it.**
a) Names of feelings in general sense
b) Names of academic subjects
c) Names of villages
d) Names of rivers

**13. One of the following is not a use of indefinite articles. Identify it.**
a) Introducing a singular noun
b) Referring to specific groups
c) Expressing rates and ratios
d) Professions and nationalities

**14. Select the correct statement about articles.**
a)Articles are used to replace nouns entirely
b)' A' and 'an' are definite articles.
c) Articles help to clarify whether the noun being referred to is specific or general in nature
d) Articles are always optional in English grammar

**15. Identify the correct word to fill in the blank**
He eats banana every morning.
a) a b) the
c) any d) an

**16. Two people were injured in an accident and they were taken to**
Identify the correct option to complete the sentence.
a) a hospital b) an hospital
c) the hospital d) hospital

**17. Choose the correct word to fill in the blank in the sentence.**
Copper is Useful metal.
a) a b) an
c) the d) any

**18. Choose the CORRECT option to complete the sentence.**
Ms. Ramani is--------------- professor .
a) the university b) university
c) an university d) a university

**19. Select the correct use of articles in the following sentence:**
She speaks the Spanish fluently.
a) The article should be omitted
b) The article should be 'an'
c) The article is used correctly
d) The article should be 'a'

**20. One of the following is not a use of the indefinite article. Identify it.**
a) Introducing a singular common noun
b) Referring to specific groups
c) Quantities of one
d) Before singular countable nouns

**21. They visited the Louvre Museum in Paris.**
Identify the correct use of articles in the above sentence.
a) The article should be omitted
b) The article should be 'a'
c) The article should be 'an'
d) The article is used correctly

**22. Select the correct use of articles in the following sentence.**
He is a doctor.
a) The article should be omitted b) The article should be 'the
c) The article is used correctly d) The article should be 'an'

**23. I saw ------dog -----dog was barking.**
Choose the correct articles to complete the sentence above.
a) the, The b) an, A
c) a, The d) the, A

**24. ---------earth moves round ------sun.**
Choose the correct articles to complete the sentence above.
a) The , the b) A,an
c) The , the d) An, the

**25. My brother is learning to play -----------------Piano**
Choose the correct article that fits in the blank
a) a b)an
c) the d) No article is required

**26. You are requested to join us for -----------------lunch**
**Choose the correct article to complete the sentence**
a) the b) a
c) an
d)No article is required

**27. Gopal is ---------tallest of all in the class.**
Choose the correct article to complete the sentence.
a) the b) an
c) a
d) No article is needed

**28. I listen to ------------radio a lot.**
Choose the correct article that fits the blank
a) the b)an
c)a
d)No article is required

**29. The discovery won him ---------- Noble prize for Physics.**
Choose the correct article that fits the blank.
a) a b) the
c) an
d) No article required

**30. I met lawyer yesterday. Lawyer was famous in the city**
a) a , the b) an, The
c) a. an d) a. The

**31.It was first time the prize was awarded to Asian.**
Choose the correct articles to complete the sentence above.
a)a, the b) the, an
c) an, the d) the, a

**32. Oh! What -------beautiful picture!**
Choose the correct article to complete the sentence above.
a)a b) an
c)the d) No article is required

**33. train runs faster than bus.**
Choose the correct articles to complete the sentence above.
a) A.an b) the, a
c) An, the d) The , the

**34. Manjula and Sruthi play Guitar well.**
Choose the correct article that fits the blank.
a) a b) an
c) the d) No article is needed

**35. My father is......... school teacher.**
Choose the correct article that fits the blank.
a) a b) an
c) the d) No article is needed

KEY
1. (b) 2. (a) 3.(c) 4. (c) 5.(c) 6.(a) 7.(c) 8.(b) 9.(b) 10.(a) 11. (c) 12.(d) 13. (b) 14. (c) 15.(a) 16. (d) 17.(a) 18.(d) 19. (a) 20. (b) 21. (d) 22. (c) 23. ( C) 24. (a)&(c) 25. (c)26. (d) 27. (a) 28. ( a) 29. (b) 30. ( d) 31. (b) 32. (a) 33. (d) 34. (c) 35. (a)

KVR Sir,
KVR English Academy app
Cell 9391057113



# DSC/TET తెలుగు సాహిత్యం అలంకారాలు

**అలంకారాలు:**

❍ చెప్పదల్చుకున్న అంశాన్ని అందంగా మలుచునది అలంకారం.

❍ పద్యంలో గానీ, గద్యంలో గానీ చెప్పదలచుకున్న విషయాన్ని మనసుకు హత్తుకునేలా చెప్పడానికి అలంకారాలు దోహదపడతాయి.

❍ అలంకారము అనగా అందాన్ని చేకూర్చునది.

❍ ఒక స్త్రీకి ఆభరణాలు ఎంతటి అందాన్ని చేకూర్చుతాయో అలంకారాలు కావ్యానికి అంత అందాన్ని చేకూర్చుతాయి.

❍ అందుకే కావ్యాలను కాంతాసమ్మితాలు అన్నారు.

❍ "అలం" అనే శబ్దానికి 'కృ' అనే ధాతువు చేరగా అలంకారమనే రూపం సిద్ధించింది.

❍ "కావ్య శోభాకరాన్ ధర్మానలంకారన్ ప్రచక్షతే" అనగా కావ్యానికి శోభను కలిగించే ధర్మాన్నే అలంకారం అంటారు.

❍ అలంకారాలు ప్రధానంగా రెండు రకాలు. అవి:
1) శబ్దాలంకారాలు 2) అర్థాలంకారాలు

❍ శబ్దాలంకారాలు: శబ్ద చమత్కారంతో పాఠకునికి ఆనందాన్ని కలిగించేవి శబ్దాలంకారాలు.

❍ శబ్ద చమత్కారంతో కావ్యశోభను కలిగించేవి శబ్దాలంకారాలు. అక్షరాల కూర్పులో నైపుణ్యం వల్ల ఈ అలంకారాలు సిద్ధిస్తాయి.

❍ శబ్దాలంకారాలను మళ్ళీ ప్రధానంగా 3 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:
1) అనుప్రాసము 2) యమకము
3) ముక్తపదగ్రస్తము

❍ అనుప్రాసము: ఒకటి గానీ అంతకంటే ఎక్కువ వర్ణాలు పలుమార్లు ఆవృతమవుతూ ఉంటే దాన్ని అనుప్రాసము అంటారు.

❍ అనుప్రాసములో వృత్త్యనుప్రాసమని, ఛేకానుప్రాసమని, లాటానుప్రాసమని, అంత్యానుప్రాసమని భేదాలున్నాయి.

❍ వృత్త్యనుప్రాసాలంకారాము: (వృత్తి అనగా అర్థం ఆవృత్తి. ఆవృత్తి అనగా మళ్ళీమళ్ళీ రావడం)

❍లక్షణము: ఒకటి గానీ అంతకంటే ఎక్కువ వర్ణాలు గానీ అనేకమార్లు పునరుక్తం కావడాన్ని వృత్త్యనుప్రాసము అంటారు.

❍లక్ష్యములు: 1) నాయనా! నేను నిన్నేమన్నా అన్నానా? నీవు నన్నేమన్నా అన్నావా?
2) వీరు పొమ్మనువారు కారు. పొగబెట్టువారు.

❍ అంత్యానుప్రాసాలంకారం:

❍లక్షణము: పాదాంతంలో లేదా పంక్తి చివర్లో ఒకే ఉచ్చారణతో ముగిసే పదాలు లేదా అక్షరాలు ఉంటే దాన్ని అంత్యానుప్రాసాలంకారం అంటారు.

❍లక్ష్యములు:
1) వేదశాఖలు వెలిసె నిచ్చట ఆదికావ్యంబలరె నిచ్చట
2) "భాగవతమున భక్తి, భారతమున యుక్తి, రామకథయే రక్తి ఓ కూనలమ్మ"
3) రాళ్ళను మలచి ఆయుధాలుగా చెక్కుకున్నాం, జంతువులను చంపి ఆకలి తీర్చుకున్నాం
4) మాటలు నేర్చుకున్నాం, లిపులు కూర్చుకున్నాం, దేవుళ్ళను సృష్టించుకున్నాం

❍ ఛేకానుప్రాసాలంకారం:
లక్షణము: పద్యపాదము లేదా వాక్యంలో అర్థభేదం కలిగిన హల్లుల జంటను వెంటవెంటనే ప్రయోగించినట్లయితే దాన్ని 'ఛేకానుప్రాసాలంకారం' అంటారు.
లక్ష్యములు: 1) విచారించిన పని చేయరాదు.
సమన్వయము: పై వాక్యంలో పని-పని అనే పదం (హల్లుల జంట) అర్థభేదంతో వెంటవెంటనే ప్రయోగింపబడింది. కనుక ఇది ఛేకానుప్రాసాలంకారం.

**లాటానుప్రాసాలంకారం:**

❍లక్షణము: పద్య పాదం లేదా వాక్యంలో ఏదైనా ఒక పదాన్ని అర్థభేదం లేకుండా తాత్పర్య భేదంతో వెంటవెంటనే ప్రయోగిస్తే దాన్ని లాటానుప్రాసాలంకారం అంటారు.
లక్ష్యము: కమలాక్షునర్చించు కరములు కరములు
సమన్వయము: పై వాక్యంలో కరములు అనే పదం అర్థభేదంతో కాకుండా తాత్పర్య భేదంతో ప్రయోగింపబడింది.

❍ భగవంతుణ్ణి పూజించే చేతులు ధన్యమైన చేతులు అనే భావంలో 'కరములు-కరములు' వాడబడినవి.

❍ శ్రీనాథు వర్ణించు జిహ్వజిహ్వ (లాటానుప్రాసాలంకారం)

❍ శేషశాయికి మ్రొక్కు శిరము శిరము (లాటానుప్రాసాలంకారం)

❍ మధుర ఫలంబులిచ్చు వృక్షము వృక్షము (లాటానుప్రాసాలంకారం)

❍ నీటిలో పడిన తేలు తేలుతుందా (ఛేకానుప్రాసాలంకారం)

❍ కందర్పదర్పములకు సుందర దరహాసములు (ఛేకానుప్రాసాలంకారం)

❍ యమకాలంకారం:

❍లక్షణము: అర్థభేదంతో కూడిన పదములు లేదా హల్లుల జంట మరల మరల పునరావృతమైతే అది యమకాలంకారం.

❍లక్ష్యము: ఆమని ఏమని అన్నది?

❍సమన్వయము: పై అలంకారంలో హల్లుల జంట (ఆమనిలో మని, ఏమనిలో మని) అర్థ భేదంతో ప్రయోగించబడ్డాయి.

❍ ముక్తపదగ్రస్తం:

❍లక్షణము: వాక్యాంతమునందు గానీ, పాదాంతమందు గానీ విడిచిన పదములను అవ్యవధానంగా తదుపరి పాదముల్లో లేదా వాక్యాల్లో మొదట గ్రహించినచో దాన్ని ముక్తపదగ్రస్తము అంటారు.
లక్ష్యము: సుదతీ! నూతన మదనా/మదనాగ తురంగ పూర్ణమయసదనా/సదనా మయగజరదనా/ రదనా గేంద్ర నిభకీర్తి రస నరసింహా!

**అర్థాలంకారాలు:** భావ సౌందర్యంతో పాఠకునికి ఆనందాన్ని కలిగించేవి అర్థాలంకారాలు.

❍ **ఉపమాలంకారం:**
లక్షణము: ఉపమేయ ఉపమానములకు మనోహరమైన సాదృశ్యమును(పోలిక) చెప్పినచో అది ఉపమలంకారము.
లక్ష్యములు:
1) జ్ఞానం దీపంవలే జీవితానికి వెలుగునిస్తుంది. (జ్ఞానం - ఉపమేయం, దీపం-ఉపమానం)
2) చినుకులు ముత్యాల్లా రాలుతున్నాయి. (చినుకులు - ఉపమేయం ముత్యాలు - ఉపమానం)
3) నీ మాటలు అమృతం వలె సంతోషాన్ని ఇస్తున్నాయి. (నీ మాటలు - ఉపమేయం- అమృతం - ఉపమానం)
4) ఆమె ఆలోచనలు ఎదలో ముల్లువలె కదలాడాయి. (ఆమె ఆలోచనలు - ఉపమేయం, ఎదలో ముల్లు - ఉపమానం)
5) ఒక దీపం నుండి మరొక దీపం పుట్టి వెలుగొందినట్లు తండ్రి రూపం పుత్రునిలో ఉంటుంది.

**అలంకారములు** Part 1

1. వృత్త్యనుప్రాసము
2. ఛేకానుప్రాసము
3. లాటానుప్రాసము
4. అంత్యానుప్రాసము
5. యమకము
6. ముక్తపదగ్రస్తము



సుమన్ శేపాన, (ఎం.ఏ, బి.ఎడ్),
విషయ నిపుణులు
శ్రీకాకుళం జిల్లా.

# SSC, RRB, PSC Police, Bank Exams
# REASONING CODING-DECODING

**కోడింగ్ - డీకోడింగ్**

ప్రాక్టీస్ టెస్ట్ – ఇందులో ఆల్ఫాబెట్ లెటర్స్ నుండి నెంబర్స్ మరియు నెంబర్స్ నుండి లెటర్స్‌ను కోడింగ్ చేయడం జరిగింది.

ఉదా. : 1. HARD అనగా 1357 మరియు SOFT అనగా 2486 అయితే 21446 ఎలా కోడింగ్ చేయబడును?

జవాబు : మొదట HARD ను విడిగా లెటర్స్ నుండి నెంబర్స్‌కి కోడింగ్ రాయాలి.

H-1, A-3, R-5, D-7; మరియు S-2, O-4, F-8, T-6. అయితే ఇక్కడ లెటర్ సిరీస్ నుండి నెంబర్స్‌కి కోడింగ్ రాసాము. ఇపుడు నెంబర్ నుండి లెటర్స్‌కు కోడింగ్ రాయాలి.

2-S; 1-H; 4-O; 4-O; 6-T.

Now, 21446 can be coding to SHOOT.

ఇదే విధముగా ఇపుడు ఎక్కువ మొత్తములో నెంబర్స్ మరియు వాటికి లెటర్స్ ఇచ్చాము. వీటిద్వారా మరికొన్ని ఉదాహరణ ప్రాబ్లమ్స్ మరియు జవాబులను ఇస్తున్నాము.

ఇక్కడ ఇచ్చిన నోట్ ప్రకారము కోడింగ్ చేయాలి.

ఉదా. : - Find out the decoding number of ASSIST.

ఎ. 166762 బి. 466765
సి. 488976 డి. 435985

జవాబు : M-9,I-7S-6,T-5,A-4,K-1,E-2; మరియు N-8,A-4,K-1,E-2,D-3 అయితే A-4, S-6, S-6, I-7, S-6, T-5.

Now, ASSIST can be coded as in number is 466765.

ఉదా.:- 4) Find out the decoding number of INTIMATE.

a. 89786145 b. 79438163
c. 78579452 d. 78698365

జవాబు : Now, INTIMATE can be coded as 78579452.

ఉదా.:- 5) Find out the coding number of STAIN.

a. 98175 b. 89483 c. 68194 d . 65478.

Ans. : Now, STAIN coded as 65478.

S-6, T-5, A-4, I-7, N-8.

Note : From 721539864, coding is WLMSINDJB, అయితే దిగువ ఇచ్చిన నెంబర్స్‌కి లెటర్ కోడింగ్ రాయండి.

ప్రశ్న 1) : 184632 నెంబర్స్‌కి లెటర్ కోడింగ్ రాయండి.

a. MDJBSL b. MDJBIL
c. MDJBWL d. MDBJIL.

జవాబు :
7--W; 2--L; 1--M; 5--S; 3--I; 9--N; 8--D; 6--J; 4--B.
అయితే ఇపుడు
1 - M; 8-D; 4-B; 6-J; 3-I; 2-L.
Now, 184632 can be coded as MDBJIL.

ప్రశ్న 2) : 879341 నెంబర్స్‌కి లెటర్ కోడింగ్ రాయండి.

ఎ. DWNIBS బి. DWNBIM
సి. DWNIBM డి. NDWBIM

జవాబు : ఇచ్చిన నోట్ ప్రకారం 7--W; 2--L; 1--M; 5--S; 3--I; 9--N; 8--D; 6--J; 4--B
అయితే ఇపుడు
8--D; 7-W; 9-N; 3-I; 4-B; 1-M.
Now, 879341 can be coded as DWNIBM.

ప్రశ్న 3) :- 64928 నెంబర్‌కి లెటర్ కోడింగ్ రాయండి.

ఎ. JBNLD బి. JBLND
సి. BJNLD డి. DBNLS

జవాబు : ఇచ్చిన నోట్ 7--W; 2--L; 1--M; 5--S; 3--I; 9--N; 8--D; 6--J; 4--B
ఇపుడు 6--J; 4--B; 9--N; 2--L; 8--D.
Now, 64928 can be coded as JBNLD.

ఇదే విధముగా మరొక కోడింగ్ నోట్ ద్వారా మరికొన్ని కోడింగ్ ప్రాబ్లమ్స్‌కి డి-కోడింగ్ జవాబులు ఇస్తున్నాము.

ప్రశ్న 4) : 421665 నెంబర్స్‌కి లెటర్స్ ద్వారా డి కోడింగ్ రాయండి?

ఎ. AJRBBG బి. PQBRSE
సి. ASGRBE డి. QRPSSE

జవాబు : 4--A; 3--W; 9--P; 1--R; 6--B; 7--E; 8--S; 5--G; 2--J; 0--M.
అయితే ఇపుడు 4--A; 2--J; 1--R; 6--B; 6--B; 5--G.
Now, 421665 can be coded as AJRBBG అవుతుంది.



Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College
(Autonomous),
Madanapalli

# APPSC, TSPSC

## గ్రూప్-1, గ్రూప్-2, JL, DL




(గతవారం తరువాయి)

**భారత రాజ్యాంగ మాతృమూర్తులు.....**

**అమ్ము స్వామినాథన్:-**

కేరళలోని పాలక్కాడ్‌లో జన్మించారు. ఇంగ్లిష్ నేర్చుకుని మద్రాస్ వెళ్లిపోయారు. అక్కడే రాజకీయాలు, మహిళల హక్కుల ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. 'మద్రాసులో వుమెన్స్ ఇండియా అసోసియేషన్' స్థాపనలో కమలాదేవి ఛటోపాధ్యాయ, అనీబిసెంట్, ముత్తులక్ష్మి రెడ్డియార్‌తో కలిసి పనిచేశారు. వుమెన్స్ ఇండియా అసోసియేషన్.. బాల్య వివాహాలు, దేవదాసీ వ్యవస్థ లాంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా కృషి చేశారు. పురుషులతో సమానంగా స్త్రీలకూ ఓటు హక్కు కల్పించాలంటూ మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్ కమిషన్, సౌత్‌బరో కమిషన్లకు విజ్ఞాపనలు సమర్పించారు. అమ్ము స్వామినాథన్ క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు శిక్ష అనుభవించారు. ఆ తర్వాత, మద్రాస్ నియోజకవర్గం నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. సభలో ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాల గురించి విస్తృతంగా చర్చించారు. ఆ తర్వాత కూడా రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారు.

**సరోజినీ నాయుడు:-**

స్వాతంత్ర్య సమర యోధురాలు, కవయిత్రి సరోజినీ నాయుడు. ఆమె హైదరాబాద్‌లో జన్మించారు. లండన్‌లో ఉన్నత విద్య అభ్యసించారు. భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత స్వాతంత్ర్య పోరాటంలో తనదైన పాత్ర పోషించారు. 1925లో కాంగ్రెస్ తొలి భారతీయ మహిళా అధ్యక్షులుగా వ్యవహరించారు. హోమ్‌రూల్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహాల్లో పాల్గొన్నారు. రెండో రౌండ్ టేబుల్ సమావేశాలకు వెళ్లారు. బీహార్ నుంచి రాజ్యాంగ సభకు ప్రాతినిధ్యం వహించారు. రాజ్యాంగ రూపకల్పనలో.. జాతీయ పతాకం విషయంలో ఏర్పాటైన ఉప సంఘంలో సభ్యురాలిగా ఉన్నారు. సభలో తనదైన శైలిలో జాతీయ పతాకం ప్రాధాన్యం వివరించారు.

**విజయలక్ష్మీ పండిట్:-**

విజయలక్ష్మీ పండిట్ అలహాబాద్‌లో జన్మించారు. జాతీయవాద నాయకుడు మోతీలాల్ నెహ్రూ, స్వరూపరాణి తల్లిదండ్రులు. స్వతంత్ర భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ తోబుట్టువు ఆమె. అలహాబాద్ మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా మొదలైన విజయలక్ష్మి రాజకీయ ప్రస్థానం ఐక్యరాజ్యసమితి వరకు సాగింది. 1937 1939 యునైటెడ్ ప్రావిన్సెస్ శాసనసభలో స్థానిక సంస్థలు, ప్రజారోగ్య మంత్రిగా పనిచేశారు. భారతదేశంలో మంత్రి పదవి చేపట్టిన తొలి మహిళగా చరిత్రలో నిలిచిపోయారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక.. దౌత్యవేత్తగా మారిపోయారు. ఐక్యరాజ్య సమితిలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. వివిధ దేశాల్లో భారత రాయబారిగా సేవలందించారు. ఐక్యరాజ్య సమితి సాధారణ సభకు ఎన్నికైన తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్ర సృష్టించారు. 'ద స్కోప్ ఆఫ్ హ్యాపినెస్' విజయలక్ష్మీ పండిట్ స్వగతం.

**దాక్షాయణీ వేలాయుధన్:-**

దళిత హక్కుల నాయకురాలు దాక్షాయణి కేరళలోని కొచ్చిన్ సమీపంలో ఉన్న బోల్గట్టి దీవిలో జన్మించారు. తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్న పులయ కులంలో పుట్టిన దాక్షాయణి.. ఆ సమూహం నుంచి విద్యావంతురాలైన తొలి మహిళ. పై వస్త్రం ధరించిన తొలి మహిళ కూడా ఆమే. త్రిస్సూర్‌లో ఉపాధ్యాయురాలిగానూ



పనిచేశారు దాక్షాయణి. ఉప్పు సత్యాగ్రహంతో స్వాతంత్ర్యోద్యమం వైపు ఆకర్షితురాలయ్యారు. ట్రావెన్‌కోర్ ప్రభుత్వం దాక్షాయణిని కొచ్చిన్ నుంచి రాజ్యాంగ సభకు నామినేట్ చేసింది. నాటి సభలో ఆమె ఏకైక దళిత మహిళ. అప్పటికి తనకు 34 ఏండ్లే. దళితులకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు దాక్షాయణి డాక్టర్ అంబేద్కర్‌కు బాసటగా నిలిచారు. అంటరానితనం, రిజర్వేషన్లు, దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు మొదలైన విషయాల గురించి విలువైన సూచనలు చేశారు. ఎన్నికలు జరిగి తొలి లోక్‌సభ ఏర్పడే వరకు దాక్షాయణి, ఆమె భర్త వేలాయుధన్ ప్రొవిజనల్ పార్లమెంట్‌లో సభ్యులుగా ఉన్నారు. పార్లమెంట్‌లో సభ్యులైన తొలి దళిత దంపతులు వీరిద్దరే. మహిళా సాధికారతకు కృషి చేసిన వారికి కేరళ ప్రభుత్వం దాక్షాయణీ వేలాయుధన్ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నది.

**పూర్ణిమా బెనర్జీ:-**

గాంధీజీ పిలుపు మేరకు వ్యక్తిగత సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. అలహాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పూర్ణిమా బెనర్జీ గ్రామీణ, పట్టణ ప్రాంతాల అనుసంధానానికి కృషిచేశారు. రైతులు, కార్మిక సంఘాలతో సమావేశాలు నిర్వహించారు. యునైటెడ్ ప్రావిన్సెస్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. సభలో ప్రవేశిక, నివారక నిర్బంధం (ప్రివెంటివ్ డిటెన్షన్), రాజ్యసభ సభ్యుల అర్హతలు మొదలైన అంశాల గురించి చర్చించారు.

**రాజకుమారి అమృత్ కౌర్ :-**

కపుర్తలా రాజ కుటుంబానికి చెందిన రాజకుమారి అమృత్ కౌర్ స్వతంత్ర భారత తొలి ఆరోగ్య శాఖ మంత్రి. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ చేశారు. తన 20వ ఏట భారత్ తిరిగొచ్చారు. గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితులయ్యారు. పర్దా పద్ధతి, బాల్య వివాహాలు, దేవదాసి సంప్రదాయం లాంటి సామాజిక సమస్యలపై పోరాడారు. 1927లో ఆల్ ఇండియా వుమెన్స్ కాన్ఫరెన్స్ స్థాపకుల్లో ఒకరు. 1934లో వార్ధాలోని గాంధీజీ సేవా గ్రామ్ ఆశ్రమంలో చేరారు. దానికి పదహారేండ్లపాటు కార్యదర్శిగా పనిచేశారు. కాంగ్రెస్ తరఫున సెంట్రల్ ప్రావిన్సెస్, బేరార్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. రాజ్యాంగ రూప కల్పన సంఘాల్లో సభ్యురాలిగా ఉన్నారు. 1956లో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అలా దేశంలో వైద్యవిద్య మెరుగుపడేందుకు కృషిచేశారు.

**బేగం ఐజాజ్ రసూల్:-**

పంజాబ్‌లోని మాలేర్‌కోట్ల సంస్థాన వారసురాలు బేగం ఐజాజ్ రసూల్. చిన్న వయసులోనే రాజకీయ ప్రవేశం చేశారు. పర్దా పద్ధతిని నిరాకరించారు. యునైటెడ్ ప్రావిన్సెస్ శాసనసభ సభ్యురాలిగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించారు. బ్రిటిష్ ఇండియాలో అన్-రిజర్వ్‌డ్ స్థానం నుంచి ఎన్నికైన అతికొద్ది మహిళా శాసన సభ్యుల్లో ఒకరు. జమీందారీ విధానం లాంటి భూస్వామ్య లక్షణాలను వ్యతిరేకించారు. రాజ్యాంగ సభలో ప్రాతినిధ్యం కలిగిన ఏకైక ముస్లిం మహిళ.. ఐజాజ్ రసూల్. ముస్లిం లీగ్ తరఫున యునైటెడ్ ప్రావిన్సెస్ (ఇప్పటి ఉత్తరప్రదేశ్) నుంచి సభకు ప్రాతినిధ్యం వహించారు. దేశ విభజన అనంతరం భారత్‌లో ముస్లిం లీగ్ రద్దు కావడంతో.. కాంగ్రెస్‌లో చేరిపోయారు. జాతీయ భాష, కామన్‌వెల్త్ కూటమిలో భారత్ సభ్యత్వం, రిజర్వేషన్లు, ఆస్తి హక్కులు, మైనారిటీ హక్కులపై రాజ్యాంగ సభ చర్చల్లో పాల్గొన్నారు. పదునైన వ్యాఖ్యానాలు చేశారు. స్వాతంత్ర్యం తర్వాత కూడా రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారామె. ఐజాజ్ రసూల్ ఆత్మకథ 'పర్దాటు పార్లమెంట్' నాటి సమాజాన్ని కళ్లకు కడుతుంది.

**రేణుకా రాయ్:-**

బెంగాల్‌లో జన్మించిన రేణుకా రాయ్ కలకత్తాలో చదివారు. చిన్నప్పటి నుంచే భారత రాజకీయాలను గమనిస్తూ వచ్చారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గాంధీజీ పిలుపు అందుకుని ఆయన ఆశ్రమంలో చేరిపోయారు. మహాత్ముని సారథ్యంలో జరిగిన సత్యాగ్రహాల్లో భాగమయ్యారు. ఆ తర్వాత లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదువుకోవడానికి ఇంగ్లండ్ వెళ్లారు. మహిళల హక్కుల కార్యకర్తగా రేణుకా రాయ్ ఆల్ ఇండియా వుమెన్స్ కాన్ఫరెన్స్‌కు కార్యదర్శిగా ఉన్నారు.

మహిళల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు కృషి చేశారు. పశ్చిమ బెంగాల్ నుంచి రాజ్యాంగ సభకు ఎన్నికయ్యారు. మహిళల హక్కులు, మైనారిటీల అంశాలు, మైనారిటీ హక్కులు, చట్టసభల్లో రెండు సభలు ఉండటం లాంటి అంశాలపై చర్చించారు. భారతదేశ ప్రతినిధిగా ఐక్యరాజ్య సమితి సాధారణ సభకు వెళ్లారు.

**అనీ మాస్కరీన్:**

అనీ మాస్కరీన్ త్రివేంద్రంలో జన్మించారు. చరిత్ర, ఆర్థికశాస్త్రంలో పట్టాలు అందుకున్నారు. న్యాయశాస్త్రం కూడా చదివారు. ట్రావెన్‌కోర్- కొచ్చిన్ స్వదేశీ సంస్థానం తరఫున రాజ్యాంగ సభకు ప్రాతినిధ్యం వహించారు. సభలో ఆమె సమాఖ్య వ్యవస్థ గురించి మాట్లాడారు. ట్రావెన్‌కోర్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి కృషిచేశారు. స్వతంత్ర అభ్యర్థిగా మాస్కరీన్ తొలి లోక్‌సభకు ఎన్నికయ్యారు. అంతే కాదు కేరళ నుంచి లోక్‌సభకు ఎన్నికైన తొలి మహిళ కూడా ఆమే. రాజకీయాల్లో మహిళలకు తగినంత ప్రాతినిధ్యం లేకపోవడం ఆందోళనకరమైన విషయమంటూ మాస్కరీన్ లేవనెత్తిన చర్చ అందర్నీ ఆలోచింపపేసింది.



నరేష్ జాటోత్ .
రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
రామన్నపేట.

## క్విజ్ కరెంట్ అఫైర్స్

**1. ప్రపంచంలోని అతి పెద్ద లోతైన సముద్ర ఓడరేవు అయిన గ్వాదర్ పోర్టు ఏ దేశంలో ఉంది?**

ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్
సి) భారతదేశం డి) ఒమన్

**2. జల్ జీవన్ మిషన్ కింద 100% కుళాయి నీటి సరఫరాను సాధించిన మొదటి భారతీయ రాష్ట్రం ఏది?**

ఎ) కేరళ బి) గోవా
సి) హర్యానా డి) హిమాచల్ ప్రదేశ్

**3. "పవిత్ర అంతరిక్షం. అంతరిక్షం నుండి దేశాల మధ్య సరిహద్దులు కనిపించవు. అవి మానవ నిర్మితమైనవి, మరియు భూమికి తిరిగి వచ్చినప్పుడు మాత్రమే వాటిని అనుభవించవచ్చు." ఈ మాటలు ఎవరు చెప్పారు?**

ఎ) కల్పనా చావ్లా బి) సాలీ రైడ్
సి) సునీతా విలియమ్స్ డి) వాలెంటినా తెరెష్కోవా

**4. సెప్టెంబర్ 2024 నాటికి, భూమి దిగువ కక్ష్యలో సుమారుఎన్ని స్టార్‌లింక్ ఉపగ్రహాలుపనిచేస్తున్నాయి?**

ఎ) 1,000 బి) 4,000
సి) 7,000 డి) 12,000

**5. మాజీ భారత ఆల్-రౌండర్ సయ్యద్ ఆబిద్ అలీ ఏ క్రీడకు సంబంధించినవారు?**

ఎ) ఫుట్‌బాల్ బి) క్రికెట్
సి) హాకీ డి) టెన్నిస్

**6. ఫిబ్రవరి 13, 2024న రూ.20 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌ను చేరుకున్న మొదటి భారతీయ కంపెనీ ఏది?**

ఎ) రిలయన్స్ ఇండస్ట్రీస్
బి) టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్
సి) ఇన్ఫోసిస్ డి) అదానీ గ్రీన్ ఎనర్జీ

**7. "ది వరల్డ్ ఆఫ్టర్ గాజా: ఎ హిస్టరీ" అనే పుస్తకాన్ని ఇటీవల ప్రచురించిన రచయిత ఎవరు, ఇది ప్రపంచ సంఘర్షణ మరియు దాని చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తుంది?**

ఎ) సల్మాన్ రష్దీ బి) పంకజ్ మిశ్రా
సి) అమితావ్ ఘోష్ డి) విక్రమ్ సేథ్

**8. 2022 ఫిబ్రవరి 24న ఉదయం ప్రారంభమైన రష్యా దాడి, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత యూరోప్‌లో జరిగిన అతిపెద్ద దాడిగా వర్ణించబడింది. ఈ దాడి ఏ దేశం పై జరిగింది?**

ఎ) పోలాండ్ బి) ఉక్రెయిన్
సి) జర్మనీ డి) బెలారస్

**9. డెరివేటివ్ నష్టాలను తక్కువగా చూపించడం మరియు అక్రమ వ్యాపార పద్ధతులపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) ప్రాథమిక విచారణను ఎదుర్కొంటున్న బ్యాంక్ ఏది?**

ఎ) HDFC బ్యాంక్ బి) ICICI బ్యాంక్
సి) ఇండస్ఇండ్ బ్యాంక్
డి) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**10. ONGC గ్రీన్ మరియు NTPC గ్రీన్ ఎనర్జీల జాయింట్ వెంచర్, FY-27 నాటికి ఏ సంస్థ యొక్క కొనుగోలు ద్వారా రూ. 3,800 కోట్లకు పైగా ఆదాయాన్ని ఆర్జించాలని భావిస్తోంది?**

ఎ) రిలయన్స్ పవర్
బి) టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ
సి) అయానా రెన్యూవబుల్ పవర్
డి) అదానీ గ్రీన్ ఎనర్జీ

**11. వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ ప్రకారం, భారతదేశం మరియు న్యూజిలాండ్ రాబోయే 10 సంవత్సరాలలో వారి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఎన్ని రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి?**

ఎ) 5 రెట్లు బి) 2 రెట్లు
సి) 10 రెట్లు డి) 20 రెట్లు

**సమాధానాలు**

1. బి) పాకిస్థాన్ 2. బి) గోవా
3. సి) సునీతా విలియమ్స్
4. సి) 7,000
5. బి) క్రికెట్
6. ఎ) రిలయన్స్ ఇండస్ట్రీస్
7. బి) పంకజ్ మిశ్రా
8. బి). ఉక్రెయిన్
9.సి) ఇండస్ఇండ్ బ్యాంక్
10. సి) అయానా రెన్యూవబుల్ పవర్
11. సి) 10 రెట్లు



మండా వెంకట అప్పారావు
హైదరాబాద్

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజి




**1. అధిక సంఖ్యలో సాధ్యపడే ఆహార సంబంధాలను సూచించేది?**
1. ఆహారపు జాలకం
2. ఆహారపు గొలుసు
3. జీవావరణ పిరమిడ్ 4. నిచ్

**2. ప్రతి జంతువు ఆహార జాలకంలో ఒక నిర్దిష్ట స్థానాన్ని కలిగి ఉండే స్థానమును ఏమంటారు?**
1. పోషక స్థాయి 2. నిచ్
3. జీవావరణ పిరమిడ్
4. వినియోగదారుడు

**3. అడవుల రకాన్ని నిర్ణయించే కారకాలు?**
ఎ. వర్షపాతం బి. ఉష్ణోగ్రత
సి. కాంతి
1. ఎ,బి 2. బి,సి
3. ఎ,సి 4. ఎ,బి,సి

**4. నిచ్‌కు గల మరియొక పేరు?**
1. ఆహారపు గొలుసు ఆవాసం
2. పోషకస్థాయి ఆవాసం
3. ఆహారపు జాలకపు ఆవాసం
4. ఆవరణ వ్యవస్థ ఆవాసం

**5. జైవిక ఆక్సిజన్ డిమాండ్‌ను ఎలా సూచిస్తారు?**
1. సిఒడి 2. ఎల్‌ఓడి
3. బిఓడి 4. ఎమ్‌ఓడి

**6. ఆహారపు గొలుసులో జంతువు యొక్క నివాస స్థలాన్ని ఏమంటారు?**
1. పోషక స్థాయి 2. నిచ్
3. ఆవాసం 4. జీవావరణ పిరమిడ్

**7. ఆవరణ వ్యవస్థలో జీవి చేసే పనిని, సంచరించే ప్రదేశాలను ఆహారం పొందు విధానాన్ని వర్ణించునది?**
1. ఆహారపు జాలకం
2. ఆహారపు గొలుసు
3. జీవావరణ పిరమిడ్ 4. నిచ్

**8. జీవుల మధ్య ఆహార సంబంధాలను వివరించేది?**
1. జీవావరణ పిరమిడ్
2. ఆహారపు గొలుసు
3. నిచ్ 4. పోషక స్థాయి

**9. ఏ పిరమిడ్ అన్ని ఆవరణ వ్యవస్థలోనూ నిట్టనిలువుగా ఉంటుంది?**
1. సంఖ్య పిరమిడ
2. ద్రవ్యరాశి పిరమిడ్ 3. శక్తి పిరమిడ్
4. పైవన్నీ

**10. పరిస్థితులను బట్టి తలక్రిందులుగా మారే పిరమిడ్లు?**
1. సంఖ్య పిరమిడ్, శక్తి పిరమిడ్
2. ద్రవ్యరాశి పిరమిడ్, శక్తి పిరమిడ్
3. సంఖ్యా పిరమిడ్, ద్రవ్యరాశి పిరమిడ్
4. సంఖ్యా, ద్రవ్యరాశి, శక్తి పిరమిడ్

**11. ఏ ఆవరణ వ్యవస్థలో సంఖ్య పిరమిడ్ తలక్రిందులుగా ఉంటుంది?**
1. జల ఆవరణ వ్యవస్థ
2. ఎడారి ఆవరణ వ్యవస్థ
3. అడవి ఆవరణ వ్యవస్థ
4. చెట్టు ఆవరణ వ్యవస్థ

**12. శక్తి మార్పిడికి వీలైన వృక్ష, జంతు పదార్థాన్ని ఏమంటారు?**
1. జీవశక్తి 2. జీవ ద్రవ్యరాశి
3. జీవ ఇంధనం 4. జీవ శిలాజం

**13. జీవ ద్రవ్యరాశి పిరమిడ్ తలక్రిందులుగా ఉండే ఆవరణ వ్యవస్థ?**
1. అడవి ఆవరణ వ్యవస్థ
2. ఎడారి ఆవరణ వ్యవస్థ
3. జల ఆవరణ వ్యవస్థ
4. చెట్టు ఆవరణ వ్యవస్థ

**14. ఆహారపు గొలుసులోని ఒక పోషక స్థాయి నుండి తరువాత పోషక స్థాయికి ఎంత జీవద్రవ్యరాశి బదిలీ అవుతుంది?**
1. 10–20% 2. 10–25%
3. 10–30% 4. 10–40%

**15. ఆవరణ వ్యవస్థలో ఒక జీవి నుండి మరొక జీవికి ఏ విధంగా శక్తి బదిలీ అవుతుందో తెలుపు తుంది?**
1. ఆహారపు గొలుసు
2. జీవావరణ పిరమిడ్
3. 1 & 2 4. నిచ్

**16. క్రింది వానిలో సరైన ఆహారపు గొలుసును ఎంచుకొనుము.**
1 .
మొక్కలు–జంతుప్లవకాలు–చేపలు–మానవుడు
2 .
వృక్షప్లవకాలు–జంతుప్లవకాలు–చేపలు–మానవుడు
3. మొక్కలు–వృక్ష ప్లవకాలు–చేపలు–మానవుడు
4. వృక్షప్లవకాలు–మొక్కలు–చేపలు–మానవుడు

**17. ఏ ఆవరణ వ్యవస్థలో అయిన శక్తికి మూలం?**
1. సౌరశక్తి 2. ఉత్పత్తిదారులు
3. 1 & 2 4. సేంద్రియ పదార్థములు

## మన పర్యావరణం - మన బాధ్యత



**18. జంతువులు జీర్ణం చేసుకోలేని వృక్ష సంబంధిత ఆహార పదార్థాలు**
1. ఖైటిన్ మరియు సెల్యులోజ్
2. సెల్యులోజ్ మరియు లిగ్నిన్
3. సెల్యులోజ్ మరియు మాలిగ్నిన్
4. సెల్యులోజ్ మరియు లిమ్నిన్

**19. భారత ప్రభుత్వం కొల్లేరు సరస్సును ఎప్పుడు పక్షి సంరక్షణ కేంద్రంగా ప్రకటించింది?**
1. 1999, జనవరి 2. 1999 మార్చి
3. 1999, అక్టోబరు 4. 1999, నవంబరు

**20. కొల్లేరు సరస్సు ఏ వాగు గుండా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది?**
1. బుడమేరు 2. ఉంగటూరు
3. ఉప్పుటేరు 4. పలమేరు

**21. 2004 నాటికి నీరు విస్తరించిన కొల్లేరు సరస్సు వైశాల్యం (చ.కి.మీ.లలో)**
1. 62.65 2. 70.70
3. 65.62 4. 99.74

**22. కొల్లేరు సరస్సుకు పక్షులు ఏ కాలంలో వలస వస్తాయి?**
1. మార్చి నుండి అక్టోబరు
2. సెప్టెంబరు నుండి మార్చి
3. జూన్ నుండి అక్టోబరు
4. అక్టోబరు నుండి మార్చి

**23. విచ్ఛిన్నం కాని పెస్టిసైడ్లు?**
1. పాదరసం, క్రోమియం, సీసం
2. సీసం, క్రోమియం, నికెల్
3. పాదరసం, ఆర్సెనిక్, సీసం
4. సీసం, కాడ్మియం, క్రోమియం

**24. సరైన వాటితో జతపరుచుము**
1. వృక్ష ప్లవకాలు ఎ. 10 కేజీలు
2. జంతు ప్లవకాలు బి. 100 కేజీలు
3. మానవుడు సి. 1000 కేజీలు
4. చేప డి. 1 కేజీ
1. డి,బి,ఎ,సి 2. సి,బి,డి,ఎ
3. డి,ఎ,బి,సి 4. సి,డి,బి,ఎ

**25. గడ్డి ఆవరణ వ్యవస్థలో 'తోడేలు' పాత్ర?**
1. ప్రాథమిక వినియోగదారుడు
2. ద్వితీయ వినియోగదారుడు
3. తృతీయ వినియోగదారుడు
4. చతుర్ధ వినియోగదారుడు

26. **సౌరశక్తి – x – వినియోగదారులు**
|
ఉష్ణం
ఖాళీగా ఉన్న గడి ( x ) లో ఉండునది?
1. శాఖాహారులు 2. ఉత్పత్తిదారులు
3. మాంసాహారులు 4. విచ్ఛిన్నకారులు

**27. తెగుళ్ళను నివారించే పద్ధతి కానిది?**
1. మిశ్రమ పంటలు పండించడం
2. పంట మార్పిడి 3. జైవిక నియంత్రణ
4. వంధ్యత్వం.

**28. మినిమేటా వ్యాధికి కారణం?**
1. మిథైల్ క్లోరైడ్ 2. ఇథైల్ క్లోరైడ్
3. మిథైల్ మెర్క్యురీ 4. ఇథైల్ మెర్క్యురీ

**29. చేపల కాలేయం, మొప్పలు, మూత్రపిండాల్లో అధికంగా చేరుతున్న కాలుష్య కారకం?**
1. సీసం 2. నికెల్
3. క్రోమియం 4. కాడ్మియం

**30. కొల్లేరు సరస్సు పరిరక్షణ కోసం 'ఆపరేషన్ కొల్లేరు' పథకాన్ని ప్రవేశపెట్టినది?**
1. భారత ప్రభుత్వ పర్యావరణ శాఖ
2. భారత అటవీ మంత్రిత్వ శాఖ
3. 1 & 2 4. భారత జలవనరుల శాఖ

**జవాబులు :**
**1)1, 2)2, 3)2, 4)3, 5)2, 6)3, 7)4, 8)2, 9)3, 10)3, 11)4, 12)2, 13)3, 14)1, 15)3, 16)2, 17)1, 18)2, 19)4, 20)3, 21)1, 22)4, 23)3, 24)2, 25)3, 26)2, 27)1, 28)3, 29)4, 30)3**



D. Sai Sree Reddy
Content Writer

## రచనలకు ఆహ్వానం

**పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.**

### ఐసెట్, ఈసెట్ హాల్‌టికెట్లు విడుదల

ఆంధ్రప్రదేశ్‌లో 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి యూనివర్సిటీలు, అనుబంధ కాలేజీల్లో ఫుల్ టైమ్ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకై నిర్వహించే ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ – ఏపీ ఐసెట్ 2025 కు సంబంధించిన హాల్‌టికెట్లు విడుదల య్యాయి. ఐసెట్ 2025 ప్రవేశపరీక్ష విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీ నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఈసెట్ 2025 హాల్‌టికెట్లు విడుదల య్యాయి.

### ఈఏపీసెట్ అధికారిక ఆన్సర్ కీ

తెలంగాణ ఎంసెట్ (ఈఏపీసెట్) పరీక్షలు మే 5వ తేదీతో ముగిశాయి. ఈ పరీక్షకు హాజరైన విద్యార్థులు అధికారిక ఆన్సర్ కీని వెబ్‌సైట్ https:// eapcet. tgche.ac.in/ ద్వారా చెక్ చేసుకోవచ్చు.

# అంతర్జాతీయం

**ఏప్రిల్ 21 - మే 4**

- మాస్కోపై ఉక్రెయిన్ దాడి చేస్తే, కీవ్ భద్రతకు హామీ ఇచ్చేవారు ఎవరూ ఉండరని రష్యా భద్రతా మండలి డిప్యూటీ చైర్మన్ దిమిత్రి మెద్వెదెవ్ హెచ్చరించారు.
- ఆస్ట్రేలియా సాధారణ ఎన్నికలలో వామపక్ష సానుకూలవాదిగా పేరు పొందిన ప్రధాని ఆంథనీ అల్బనీస్ గెలుపొందారు.
- పాకిస్థాన్‌తో సింధూజలాల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన భారత్ చీనాబ్ నదిపై ఉన్న బాగ్‌లిహార్ ఆనకట్ట నుంచి నీటి సరఫరాను నిలిపివేసింది.
- ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా పేరొందిన సిస్టర్ ఇనా కనబారో లుకాస్ కన్నుమూశారు.
- వీడియో-కాలింగ్ ప్లాట్‌ఫామ్ 'స్కైప్' సేవలు మే నెల 5 నుంచి నిలిచిపోతున్నాయి.
- 'ఏఎక్స్-4' మిషన్ పైలట్‌గా భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా మే 29న అంతరిక్షంలోకి వెళ్తున్నారు.
- పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు మే3న వాటికన్ సిటీలో ముగిశాయి.
- 2011-12 నుంచి 2022-23 మధ్య కాలంలో 17.1 కోట్ల మంది కడు పేదరికం నుంచి బయటపడినట్లు, భారత్‌లో పేదరికం తగ్గినట్లు ప్రపంచ బ్యాంకు నివేదిక వెల్లడించింది.
- యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ ఫైసలాబాద్ శాస్త్రవేత్తలు ఏడాదికి 200 గుడ్లు పెట్టే కోడి బ్రీడ్‌ను అభివృద్ధి చేసి పౌల్ట్రీ రంగంలో విప్లవం సృష్టించారు.
- మాడ్రిడ్ ఓపెన్‌లో ప్రపంచ నంబర్‌వన్ టెన్నిస్ ప్లేయర్ ఎరీనా సబలెంకా చాంపియన్‌గా నిలిచింది.
- సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించే అబ్దలి క్షిపణిని పాకిస్థాన్ పరీక్షించింది.
- కెనడాలో జరిగిన ఫెడరల్ ఎన్నికల్లో 22 మంది పంజాబీలు ఎంపీలుగా ఘన విజయం సాధించారు.
- కెనడా సార్వత్రిక ఎన్నికల్లో మార్క్ కార్నీ నేతృత్వంలోని లిబరల్ పార్టీ విజయం సాధించింది.
- పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఈ దారుణ మారణకాండకు ప్రేరేపించిన వారిని, చేసినవారిని చట్టం ముందుకు తీసుకురావాలని పిలుపునిచ్చింది.

# రాష్ట్రీయం

**ఏప్రిల్ 21 - మే 4**


- తమిళనాడులోని ప్రసిద్ధ కంచి కామకోటి పీఠం 71వ పీఠాధిపతిగా రుగ్వేద పండితుడు గణేశశర్మ ఎంపికయ్యారు. ఈయన ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు.
- ఏపీలోని విజయవాడ సమీపంలోని కేతనకొండ ప్రాంతంలో కొత్తగా సైనిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు.
- షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వ్యక్తులు క్రైస్తవ మతంలోకి మారిన రోజునే వారి ఎస్సీ హోదా రద్దవుతుందని, అలాంటి వారికి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద లభించే హక్కులు ఉండబోవని ఏపీ హైకోర్టు కీలక తీర్పునిచ్చింది.
- ఆంధ్రప్రదేశ్ రాజధాని పునఃప్రారంభం పేరిట రూ. 57,940 కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్ర మోదీ మే2న వెలగపూడిలో శంకుస్థాపన చేశారు.
- సింహాచలం అప్పన్నస్వామి చందనోత్సవంలో గోడ కూలడంతో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు.
- తిప్పర్తి మండలం రామలింగాలగూడెం దేవుని గుట్టపై రాతి యుగపు చిత్రకళ ఆనవాళ్లు ఉన్నాయని కనుగొన్నారు.

# జాతీయం

**ఏప్రిల్ 21 - మే 4**

- ప్రముఖ యోగా గురువు, పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి శివానంద వారణాసి లో కన్నుమూశారు.
- ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడికి పాకిస్థాన్ కేంద్రంగా కుట్ర జరిగినట్టు నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) నిర్ధారించింది. పహల్గాం ఉగ్రదాడి దరిమిలా భారత్, పాకిస్థాన్ ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో పాకిస్థాన్ నుంచి వచ్చే అన్ని వస్తువుల దిగుమతులపై భారత్ నిషేధం విధించింది. పాకిస్తాన్‌కు అన్ని రకాల పోస్టల్, పార్శిల్ సేవలను నిలిపివేస్తూ భారత్ కీలక నిర్ణయం తీసుకున్నది
- భారత్‌లో 2001-2019 మధ్య కాలంలో అధిక ఎండలు, చలి కారణంగా కనీసం 35 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఓ అధ్యయనం పేర్కొంది.
- కేరళలో కొత్తగా నిర్మించిన విజిన్‌జమ్ బహుళ ప్రయోజనాల పోర్టును ప్రధాని మోదీజాతికి అంకితం చేశారు
- కొన్ని రోజుల క్రితం భారత్ నిలిపివేసిన అధునాతన దేశీయ తేలికపాటి హెలికాప్టర్ ధ్రువ్ కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.




# వీక్లీ రౌండప్



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 71 మందికి 'పద్మ' పురస్కారాలను ప్రదానం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ కార్యక్ర మంలో ఉప రాష్ట్రపతి ధన్‌కడ్, ప్రధాని మోదీ తదితరులు పేర్కొన్నారు.
- కాంగ్రెస్ నాయకురాలు, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ గిరిజా వ్యాస్ అహ్మదాబాద్‌లో తుదిశ్వాస విడిచారు.
- దేశవ్యాప్తంగా 513మంది మహిళా ఎంపీలు, ఎమ్మెల్యేలున్నారు. వీరిలో 17 మంది మహిళా ప్రజాప్రతినిధులు బిలియనీర్లు, 28%మంది నేరచరితులు ఉన్నట్టు అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) పేర్కొంది.
- కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న జనాభా లెక్కల సేకరణలోనే కులగణనను కూడా చేర్చాలని నిర్ణయించింది.
- తదుపరి భారత ప్రధాన న్యాయమూర్తిగా(సీజేఐ) జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ నియమితులయ్యారు.
- ప్రముఖ చరిత్రకారుడు, విద్యావేత్త, భారత చారిత్రక పరిశోధన మండలి(ఐసీహెచ్ఆర్) మాజీ చైర్మన్ ఎంజీఎస్ నారాయణన్ (93) కోజికోడ్‌లో కన్నుమూశారు.
- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మాజీ చైర్మన్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరి రంగన్ (84) కన్నుమూశారు
- 1960లో కుదిరిన సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేస్తే భారత సర్కారు నోటిఫికేషన్ జారీ చేసింది.
- భారత నౌకాదళం స్వదేశీ గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్‌ను విజయవంతంగా పరీక్షించింది.
- కేవలం 14 ఏళ్ల వయస్సులోనే గుజరాత్ టైటాన్స్‌పై 35 బంతుల్లో సెంచరీ సాధించి వైభవ్ సూర్యవంశీ సంచలనం సృష్టించాడు. పురుషుల T-20 క్రికెట్‌లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా వైభవ్ నిలిచాడు. దీంతోపాటు ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత బ్యాట్స్‌మన్‌గా కూడా నిలిచాడు.
- ప్రముఖ యోగా గురువు శివానంద బాబా వారణాసిలో కన్నుమూశారు.
- ఎన్నికల సేవలకు సంబంధించిన 40కి పైగా యాప్‌లను ఏకీకృతం చేస్తూ ఈసీఐ 'ఈసీఐనెట్' అనే కొత్త డిజిటల్ వేదికను ప్రవేశపెడుతోంది.

---

# విద్య, ఉద్యోగ సమాచారం




**ఆంధ్రప్రదేశ్‌లో హోంగార్డ్ పోస్టుల భర్తీ**

ఆంధ్రప్రదేశ్ సీఐడీ విభాగంలో 28 హోంగార్డు పోస్టుల భర్తీకి పోలీసు శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన మహిళా, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థుల వయసు 18 నుంచి 50 ఏళ్ల లోపు ఉండాలి. పురుష అభ్యర్థులు 160, మహిళా అభ్యర్థులు 150 సెం.మీ.. ఎత్తు ఉండాలి. ఎస్టీ మహిళలకు 5 సెం.మీ సడలింపు ఉంటుంది. దరఖాస్తుదారులకు కంప్యూటర్ పరిజ్ఞానం, లైట్, హెవీ మోటారు వాహన డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి.

అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచీ మే 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఏపీ పోలీస్ సీఐడీ వెబ్‌సైట్ https://cid.appolice.gov.in/ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన అభ్యర్థులకు కంప్యూటర్, టైపింగ్, డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి తుది ఎంపిక చేస్తారు. పూర్తి వివరాల కోసం 94407 00860 నంబర్‌కు ఆఫీసు పనివేళల్లో సంప్రదించవచ్చు.

**దరఖాస్తు విధానం :** అర్హత ఉండి దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు మే 1 నుంచి 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్, ఏపీ పోలీస్ హెడ్ క్వార్టర్స్, మంగళగిరి - 522503 చిరునామాకి నేరుగా లేదా రిజిస్టర్డ్ పోస్టులో దరఖాస్తు సమర్పించవచ్చు.

**అర్హతలు :** ఇంటర్మీడియట్ అర్హత. అయితే బీటెక్, ఎంసీఏ, బీసీఏ, బీఎస్సీ కంప్యూటర్స్ చదివిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. కంప్యూటర్ స్కిల్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఆంధ్రప్రదేశ్‌కి చెందిన వారై ఉండాలి.

**వయోపరిమితి :** 2025 మే 1 నాటికి 18 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.



ఎంపిక ప్రక్రియ : సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తో పాటు శారీరక కొలతల పరీక్ష, కంప్యూటర్, డ్రైవింగ్, టైపింగ్ టెస్ట్ ఉంటుంది. ఈ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు రోజుకు రూ.710 చొప్పున డ్యూటీ అలవెన్స్ చెల్లిస్తారు.

**ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ హాల్‌టికెట్లు విడుదల**

ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల హాల్‌టికెట్లను విడుదల చేశారు. మే 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు నిర్వహించేందుకు ఏపీపీఎస్సీ ఏర్పాట్లు చేస్తోంది. అధికారిక వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు ఓటీపీఆర్ ఐడీ, పాస్‌వర్డ్, క్యాప్చా ఎంటర్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సొంతగా సహాయకులను ఎంచుకున్న దివ్యాంగ అభ్యర్థులు తప్పనిసరిగా స్క్రైబ్‌కు సంబంధించిన వివరాలను సపోర్టింగ్ డాక్యుమెంటేషన్‌ను పరీక్షకు 5 రోజుల ముందు ఈమెయిల్ ద్వారా తెలియచేయాలి.

**సీపెట్ అడ్మిషన్ టెస్ట్ 2025**

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ దేశ వ్యాప్తంగా ఉన్న 30 సీపెట్ కేంద్రాల్లో అడ్మిషన్ టెస్ట్ ద్వారా డిప్లొమా, పీజీ డిప్లొమా, పోస్ట్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. ఆంధ్రప్రదేశ్ విజయవాడ కేంద్రంలో 150, తెలంగాణ హైదరాబాద్ కేంద్రంలో 300 సీట్లు ఉన్నాయి. అర్హులైన స్త్రీ, పురుష అభ్యర్థులు 2025 మే 29 తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.వయస్సు: ఈ కోర్సులకు ఎలాంటి గరిష్ట వయోపరిమితి లేదు.

**ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్ష ఆధారంగా

**దరఖాస్తు రుసుము:** 100/-, చివరి తేదీ: మే 29

ఎంట్రెన్స్ తేదీ: జూన్ 8

కోర్సు ప్రారంభం: 2025 జూలై 14

వెబ్‌సైట్: www.cipet.gov.in

**యూజీసీ నెట్ 2025 నోటిఫికేషన్**

యూజీసీ నెట్ 2025 నోటిఫికేషన్ వెలువడింది. దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్సిటీలు, కళాశాలల్లో పీహెచ్‌డీ, జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్(జేఆర్ఎఫ్) ప్రవేశాలకు 2025 సంవత్సరానికిగానూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 85 సబ్జెక్టులకుగానూ ఈ టెస్టులు జరుగుతాయి. ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇది పూర్తిగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్.

దరఖాస్తుకు చివరి తేదీ: 2025 మే 7

ప్రవేశ పరీక్ష ప్రారంభం: 2025 జూన్ 21 నుంచి 30 వరకు

దరఖాస్తు ఫీజు: జనరల్ అభ్యర్థులకు రూ. 1150/-, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ రూ.600/-, ఎస్సీ,ఎస్టీ పీడబ్ల్యూబీడీ 325/-వెబ్‌సైట్: https://ugcnet.nta.ac.in

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 500 మేనేజర్ పోస్టులు**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 500 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఇందులో అసిస్టెంట్ మేనేజర్ (క్రెడిట్) 250, అసిస్టెంట్ మేనేజర్ (ఐటీ) 250 ఉన్నాయి. 30 సంవత్సరాల లోపు ఉన్న ఆసక్తిగల అభ్యర్థులు 2025 మే 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు. పోస్టును అనుసరించి బీఈ/బీటెక్, సిఏ, సీఎస్, ఐసీడబ్ల్యూఏ, ఎంఎస్సీ, ఎంఈ/ఎంటెక్, ఎంబీఏ/పీజీడీఎం, ఎంసీఏ, సీజీడీబీఎం పాసై పని అనుభవం ఉండాలి. వివరాలకు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ చూడవచ్చు